# దేవునితో నా దైనిక నడక
# 9

## “పరిపూర్ణుడుగా ఉండు” (1)

. . . పాపియైన ఏ నరుడును పరిశుద్ధుడగు దేవుని సన్నిధిని నిలువగల హక్కుగాని లేక కారణం గాని లేదు.
. . . అసంపూర్ణుడెవడు పరిశుద్ధుడగు దేవుని సన్నిధికి అనుమతింపబడడు.
. . . నేను అపరిపూర్ణుడను గనుక నేను విశ్వాసంవలన రక్షింపబడ్డాను.
. . . నేను ఒక్క నిమిషం కూడా పరిపూర్ణుడనై యుండలేను; అనుదినము నమ్మకస్థుడనై యుండగలను.
. . . దేవుడు ప్రతిదానిని సిలువనొద్ద సాహసించాడు; మనం ప్రతిదానిని విశ్వాసంవలన సాహసించుదాం.

మనం “పరిపూర్ణులుగా” ఉండలేనప్పటికి, “మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు” అని ప్రభువు తెలియజేశాడు (మత్తయి 5:48). “పరిపూర్ణుడుగా ఉండు!” ప్రసంగాలన్నింటిలో కొండమీద ప్రసంగం అత్యంత గొప్పదైయుంది (యేసు, మత్తయి 5–7). కొండమీద ప్రసంగం చెప్పిన విధానం ఆచరణ యోగ్యమైనది. ధన్యులమై ఎలా ఉండగలమో ప్రభువు తెలిపాడు. ఆ తరువాత కార్యం ఎలా జరిగించాలో ఆయన తెలిపాడు. నేడు జనులకు పని చేసే తత్వం ఎక్కువగా అవసరం. దేవునితో మన దైనిక నడక స్థిరంగా మన జీవిత గమ్యాన్ని తిరిగి నిర్వచిస్తునే ఉంటుంది. ఒక వ్యక్తి సువార్త విని లోబడతాడు, క్రైస్తవుడౌతాడు, సంఘంతో చేర్చబడుతాడు. ఆ క్రొత్త జన్మతో ఈ ప్రశ్నలు అతన్ని పట్టుకుంటాయి: “క్రైస్తవుడంటే అర్థమేమి? నేనేమైయుండాలి? నేను ఏమి చేయాలి? నేను ఎలా జీవించుతాను?” “పరిపూర్ణులై యుండుడి” అనే దేవుని ప్రమాణాలను తగ్గించడానికి యేసు రాలేదు. కొండమీద ప్రసంగంలో ముఖ్యమైన ప్రతిపాదన “పరిపూర్ణులైయుండుడి” అనేది. ముందుగా చెప్పిన ధన్యతలు తరువాత జరుగవలసిన కార్యాలు ఈ తలంపును వివరిస్తాయి. మనం అపరిపూర్ణులం. మనంతట మనం యుద్ధాన్ని జయించడానికి చాలనివారం. మనం ఏమి చేయజాలమో దానిని దేవుడు చేస్తాడు దానితో మనం ఏమి కాలేమో – దేవుని యెదుట అది మనం – **పరిపూర్ణులమై ఉండగలం! “నేను దేవునిపోలి ఉండగలను!”** అద్భుతమైన కృప!

పరిసయ్యులు తక్కినవారికంటె శ్రేష్ఠులను తలంచుకొంటూ ఉండేవారు (లూకా 18). క్రైస్తవులైతే “దేవునివలె” ఉండే భాగ్యముగలవారై ఉన్నారు. ఎంతటి లక్ష్యం! దేవునిపోలి నడుచుకోమని పౌలు ఎఫెసీయులను హెచ్చరించాడు (ఎఫెసీ. 5:1). నేను దేవుని స్వరూపంలో చేయబడ్డాను (ఆది. 1). నా గురి దేవునిపోలి ఉండడమే! “పరిపూర్ణత” అనే పదాన్ని “తేలిక చేయకు.” అవును, అది “వయస్సు వచ్చిన, చక్కగా పెరిగిన, సాటిగా పూర్ణత సంపాదించిన అనే భావం

కలిగియుండవచ్చు.” ఏదియెలాగున్నా, వక్త తన మాటలను నిర్వచింపవచ్చు, మరియు యేసు, “దేవునిలా పరిపూర్ణులైయుండండి” అని అన్నట్టున్నాడు. దేవుడు దేవుడైయున్నాడు! ఆయన పరిపూర్ణుడు – కేవలం “చక్కగా పెరిగినవాడో” లేక “వయస్సు వచ్చినవాడో” కాదు. ఆయన “పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు.” పరిశుద్ధుడగు దేవుడు పరిపూర్ణంకాని ఎవనితోనైనా, దేనితోనైనా పొత్తు పెట్టుకోవలసిన అవసరం లేదు. దేవునితో నడిచేవారు పరిపూర్ణులైయుండాలి! దేవునితో మనకున్న బాంధవ్యంకంటె దేనిని లక్ష్యపెట్టనవసరం లేదు.

## మన గురి పరిపూర్ణత!

మన గురి యేమైయుండాలో అనేకులకు తెలియదు. మన గురి పరిపూర్ణత. పరిపూర్ణుడగు దేవుడు పరిపూర్ణతను కోరుతున్నాడు. పరిపూర్ణత అనేది కోరుకునేదో లేక అంచున నిలిచేదో కాదు. మన గురి పరలోకం వెళ్లడం కాదు; మన గురి పరలోకాన్ని మనలోనికి తెచ్చుకొనడం. పరిపూర్ణత అనేది నిరంతరం దేవుని గురి. ఆదాము తప్పిపోయాడు (ఆది. 3). ధర్మశాస్త్రం పరిపూర్ణతను తేలేకపోయింది (హెబ్రీ. 7:19; 10:1). క్రీస్తు పరిపూర్ణుడు, పరిపూర్ణమైన బలి చేశాడు (హెబ్రీ. 5:9; 10:12, 14). మన పరిష్కారం “విశ్వాసమునకు కర్తయు దాని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు” అని హెబ్రీ పత్రిక తెలిపింది (12:2). “పరిపూర్ణుడు” కాగోరితే ఏమి చేయాలో యేసు ధనవంతుడైన యువకునికి సూచించాడు (మత్తయి 19:21; KJV). “పరిపూర్ణత” అనేది ఆయా రూపాల్లో ముప్పైకంటె ఎక్కువ సార్లు క్రొత్త నిబంధనలో కన్పిస్తుంది. పరలోకాన్ని గూర్చి దాదాపు ఒక డజను సార్లేమో ప్రోత్సహించబడ్డాం. “పాక్షికమైన క్రైస్తవ్యం లేదు.” పౌలు యొక్క కోర్కె పరిపూర్ణుడు కావాలనే (ఫిలిప్పీ. 3:12–15). అతడు అక్కడికి యింకా చేరలేదు. క్రీస్తుయేసునందు ప్రతి మనుష్యుని సంపూర్ణునిగా నిలువబెట్టాలనే అతడు కోరుకున్నాడు (కొలస్సీ. 1:27, 28; KJV). లేఖనాలు దైవజనులను సంపూర్ణంగా చేయగలవు (2 తిమోతి 3:15–17). ప్రతి సత్కార్యములో సంపూర్ణులం కావాలని దేవుడు కోరుతున్నాడు (హెబ్రీ. 13:21). ప్రేమ “పరిపూర్ణతలకు బంధమైయున్నది” (కొలస్సీ. 3:14; KJV). దేవుని వాక్యమును గైకొనువారియందు ప్రేమ పరిపూర్ణం చేయబడుతుంది (1 యోహాను 2:5). సంపూర్ణులును, సంపూర్ణ మనో నిశ్చయతగలవారై యుండాలని పౌలు సహోదరుల కొరకు ప్రార్థించాడు (కొలస్సీ. 4:12; KJV). క్రియల మూలముగా విశ్వాసం పరిపూర్ణమౌతుంది (యాకోబు 2:22). క్రైస్తవ జీవితం యొక్క గురి పరిపూర్ణులు, సంపూర్ణులునై ఏ విషయమందును లోపము లేనివారమై యుండడమే. దేవుడు మాత్రమే పరిపూర్ణులనుగా చేస్తాడు. అయితే వినువింతగా, విరిగినలిగినవారితో, నిస్సహాయులతో బలహీనులతో మాత్రమే ఆయన పని చేస్తాడు. “నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నది” (2 కొరింథీ. 12:9ఎ). నాయందు దేవుడు పరిపూర్ణుడు. నాయందున్న క్రీస్తు పరిపూర్ణుడు. నాయందున్న పరిశుద్ధాత్మ పరిపూర్ణుడు.

# మనస్సాక్షి

## (1 కొరింథీ. 8:7-13; 10:25-30)

> "ఈ విధమున నేనును దేవునియెడలను మనుష్యులయెడలను ఎల్లప్పుడు నా మనస్సాక్షి నిర్దోషమైనదిగా ఉండునట్లు అభ్యాసము చేసికొనుచున్నాను" (అపొ. 24:16).

ఎర్ల్ స్టాన్లీ గార్డ్‌నర్‌కు[1] క్షమాపణ చెప్పుతూ, మానవ మనస్సాక్షి "చివరిగా ఆశ్రయించే న్యాయ స్థానమని" నేను తలంచుతున్నాను. దేవుడు యింకను దేవుడైయున్నాడని జ్ఞాపకం చేయడానికి మనస్సాక్షిని దేవుడు మనిషిలో ఉంచాడు. నైతిక మానవుని మహిమ కిరీటమే మనస్సాక్షి. జంతువులకు సహజ ప్రేరణ మాత్రమే ఉంటుంది గాని మనస్సాక్షి ఉండదు. కుక్క కుక్కయే. అది పిల్లిలా ఉండగోరదు – జంతువులు నీతిగలవి కాదు, నీతి లేనివి కాదు. అవినీతికి సంబంధం లేనివి. నరుడు నీతికి సంబంధించినవాడు. అతనికి యిష్టముంది, స్వేచ్ఛాచిత్తముంది. నరుడు "పరిశుద్ధుడై"యుండగలడు, "అపవాదియై" ఉండగలడు. అయినా, దేవుడు వానిని విడిచిపెట్టలేదు. మంచిని పెంచి, పాప దోషము విషయమై వానిని ఒప్పించే హెచ్చరిక యంత్రం అతని అంతరంగంలో నిర్మించబడింది. దోషారోపణ స్నేహితుడేగాని శత్రువుకాదు. ప్రసిద్ధిచెందిన మనోతత్వ శాస్త్రపు నమ్మకాలకు వ్యతిరేకంగా, రక్షణలో దోషారోపణ మొదటి మెట్టయి ఉంటుంది. మన పాపమును దోషారోపణను కడిగి వేయగల ఒకే సాధనం క్రీస్తు రక్తం.

దేవుడు, బైబిలు, పరిశుద్ధ జీవితంవలెనే మనస్సాక్షి ఒక పాత జ్ఞాపకంలా మిగిలింది, కేవలం పరిహాసంగా అయ్యింది:

> "మనస్సాక్షి తన రాకడను ఎన్నడు అంతం చేయని అత్తలా ఉంది."
>
> "మనస్సాక్షి నీవు నీ సోదరికి చెప్పక ముందు నీ తల్లికి తెలిసేదైయుంది."
>
> "చల్లటి పాదాలకు రావలసిన ఘనత కొన్నిసార్లు మనస్సాక్షి పొందుతుంది."

మనస్సాక్షిని మరచిపోకూడదు సరిగదా, దాన్ని పరిహాసానికి కుదించకూడదు. ఇటీవల జరిగిన పాఠశాల కాల్పుల్లో, స్పష్టంగా కన్పించని రెండు పదాలేవి? "పాపము" మరియు "మనస్సాక్షి" అనేవే. కలవరంతో మన చేతులు చరచుకొంటాం! వివేచనను వారు అవమానించినా "మంచి చేసేవారు" అనేవారికి అన్ని రకాల పరిష్కారాలున్నాయి. స్కూల్లో తుపాకీ చట్టాలు, మెటల్ డిటెక్టర్స్ ఉన్నాయి. "బాండ్ – ఎయిడ్స్" కూడా ఉన్నాయి కాని, గుణపరచేవి లేవు! వ్యాధి లక్షణాలకు వైద్యం జరిగింది. ఆందోళన కొనసాగుతునే

ఉంది. "తప్పు ఒప్పులు" ఎరుగునట్లును (పాపాన్ని గుర్తించేలా) మనస్సాక్షిని పెరిగెవరకు దౌర్జన్యం అధికమౌతూనే ఉంటుంది. ఈ సూత్రాలు యింటి వద్ద నేర్పబడవు. మరియు అవి స్కూలు చట్టాలకు వ్యతిరేకంగా ఉన్నాయి. అనేక సంగతులు నాకు తెలియక పోవచ్చు గాని, రెండు సంగతులు మాత్రం నాకు తెలుసు: (1) పాఠశాలలో కాల్పులు జరిపినవారికి తప్పు ఒప్పులు నేర్పించబడలేదు. (2) వారు క్రైస్తవ మనస్సాక్షిని పెంచుకోలేదు. తల్లిదండ్రులు, పాఠశాలలు మరియు పట్టణాలు – ప్రతి బిడ్డయందు మంచి మనస్సాక్షిని సిద్ధపరచాలి అది ఎంత త్వరగా చేస్తే అంత మంచిది!

"సైకాలజీ స్టోరుకు మనం మన ఆత్మలను అమ్మివేశాం." మనం సైకాలజీచేతనే గాని ధర్మశాస్త్రంచేత మనం నడిపించబడం. సైకాలజీ తప్పులోని వాస్తవాన్ని తృణీకరిస్తుంది. సైకాలజీలో మనస్సాక్షికి స్థానమే లేదు. జీవితంలోని కీలకమైన ప్రతి సైకాలజీ విఫలమౌతుంది! విద్యకును తత్వశాస్త్రానికిని మనస్సాక్షి సమస్యగా మిగిలిపోతుంది. నీతిశాస్త్ర స్థానంలో "విలువలు" వచ్చాయి. నాగరికత విలువలు కూడా తప్పిపోతున్నాయి. మంచి మనస్సాక్షితో నీవు మనస్సాక్షిని కాదనలేవు! ఇది నిజం! ఇది కాదన వీలుపడదు! మనస్సాక్షి నరునికి దేవుని సహాయ ప్రతినిధి. అది ఆయననుండి మాత్రమే ఆజ్ఞలు పొందడం తప్పనిసరి. దేవుని యొక్క ఉనికికి మనస్సాక్షి బలీయమైన రుజువైయుంది! మనస్సాక్షి మనకు మహాగొప్ప స్నేహితుడైనా లేక హీనమైన శత్రువైనా అయ్యుంటుంది. మనస్సాక్షి చచ్చినప్పుడు నిరీక్షణ అంతరిస్తుంది. శరీరంనుండి కోర్కెలు ఎలా ఉద్భవిస్తాయో, ఆత్మనుండి మనస్సాక్షి అలా వస్తుంది. మనస్సాక్షి యొక్క ఏలుబడి శరీరేచ్ఛలమీద ఆత్మ ఏలుబడియై ఉంటుంది. దేవునితో మన దైనిక నడక "మనస్సాక్షి నడకయై" ఉంటుంది.

ఒక హిందూ దేశీయుడు ఈ విషయాన్ని చక్కగా వివరించాడు. అతని అంతరంగంలో అతనిని వశపరచుకొనడానికి రెండు కుక్కలు పోరాడుతున్నాయట. "ఎవడు గెలుస్తాడు?" అని ప్రక్కన నిలబడినవాడు అడుగుతాడట. "వెళ్లి తీసికొని రమ్మని నేనెవనితో చెప్పుతానో" వాడే గెలుస్తాడని అతడు బదులిచ్చాడు!

## ఏది మనస్సాక్షి కాదు

(1) మనస్సాక్షి చట్టంగాని, సూత్రంగాని, ప్రమాణంగాని కాదు. మనం చేసుకున్న అపార్థం యిక్కడుంది. ఏది రైటో ఏది తప్పో మన మనస్సాక్షి మనకు చెప్పదు. మనస్సాక్షి (గైడు) మార్గదర్శి కాదు, మునికోలా కాదు! మనస్సాక్షి మంచిని ప్రేరేపించి, మనం పాపం చేసినప్పుడు కోపగించుకొంటుంది "నా పాపమెల్లప్పుడు నాయెదుట నున్నది" అని దావీదు అన్నాడు (కీర్తన. 51:3బి). మనస్సాక్షి మనలోనున్న "వలయును" అనేది. మనం రైటు చేయవలెనని మనస్సాక్షి అంటుంది, కాని రైటు ఏదో అది తెలుపదు. సూత్రం – చట్టం, ప్రమాణం – బైబిలే దేవుని వాక్యమైయుంది. అంగీకారం తెలిపే మనస్సాక్షిని మించిన ఉల్లాసమేదీ ఉండదు – దోష భరితమైన మనస్సాక్షి కంటె ఎక్కువగా తప్పు పట్టేది కూడా ఏదీ ఉండదు. మనస్సాక్షి మన "నైతిక పోలీసు." "అది తప్పు అని

తీర్మానించిన తరువాత" "దాని విషయం ఏమైనా చేయి" అని అది కేకవేస్తుంది! మనస్సాక్షి చట్టం కాదు సరిగదా, అది చట్టాన్ని రూపించదు. ఏదియెలాగున్నా, మనస్సాక్షి చట్టాన్ని ముందుగా ఊహిస్తుంది. చట్టాన్ని ముందుగా అర్థం చేసుకొన్నట్టుటుంది. చట్టం బద్ధునిగా చేస్తుందని మనుష్యుడు గుర్తించినప్పుడు, అప్పుడు మనస్సాక్షి దానికి అనుకూలంగా స్పందిస్తుంది. మనస్సాక్షి వాస్తవమై ఉంది.

శాసన సంబంధమైన, న్యాయ సంబంధమైన ద్వంద్వ పాత్రను మనస్సాక్షి వహిస్తుంది. దాని శాసన సంబంధమైన పాత్రలో ఒక కార్యం యొక్క తప్పు ఒప్పులను మనస్సాక్షి తీర్మానిస్తుంది. ఇది చట్టము, విద్య మరియు గ్రహింపు అనేవాటిమీద ఆధారపడుతుంది. న్యాయ సంబంధమైన పాత్రలో, మనస్సాక్షి తప్పు మోపుతుంది లేదా తప్పులేదని చెప్పుతోంది. ఇందులో మన ఫీలింగ్స్ ఉంటాయి. దావీదు వ్యభిచారమును నరహత్యయు చేసినందున అతని మనస్సాక్షి అతన్ని బాధించింది (1 సమూ. 24:5; 2 సమూ. 11:14, 15; 12:9; 24:10). తనయందు శుద్ధ హృదయమును స్థిరమైన మనస్సును పుట్టించుమని దావీదు విలపించాదు (కీర్తన. 51:10). (రోమా 14:23). మనసాక్షికి విరుద్ధంగా నడవడం ఎప్పుడూ తప్పే.

(2) మనస్సాక్షి ఎల్లవేళలా క్షేమకరమైన గైడు కాదు. పౌలు సంఘాన్ని పాడు చేయడానికి ప్రయత్నించాదు: అతడు సంఘాన్ని హింసించాడు, స్తెఫనును రాళ్లతో కొట్టి చంపబడడంలో అతడు పాల్గొన్నాడు. ఇదంతా మంచి మనస్సాక్షితోనే చేశాడు (అపో. 23:1). నీవు నీ మనస్సాక్షిని మార్చుకోవు. పౌలు తన మనస్సాక్షిని ఎన్నడు మార్చుకోలేదు. నీ సమాచారాన్ని, జ్ఞానాన్ని, ఒప్పుదలను మార్చుకోగలవు. పౌలు మేలైన దానిని నేర్చుకున్నప్పుడు, అతని మనస్సాక్షి అతన్ని మార్చింది. మనస్సాక్షి సత్యాన్ని దోషంగా చేయదు, లేక దోషాన్ని సత్యంగా చేయదు. మరో విధంగా చెప్పాలంటే, మనస్సాక్షి ప్రభావంతో కూడిన గైడైయుంటుంది. గాఢమైన విశ్వాసంతో తల్లులు కొందరు తమ పిల్లలను – మొసళ్లకు మంచి మనస్సాక్షితోనే పడవేశారు. మనస్సాక్షి రక్షించలేదు – రక్షింపజాలదు. స్పష్టమైన మనస్సాక్షి సరియైనదనే గ్యారంటీ ఏమీ లేదు. అయితే ఒకని మనస్సాక్షికి వ్యతిరేకంగా వెళ్లడం ఎల్లప్పుడు తప్పే అయ్యుంటుంది. అయితే మనస్సాక్షిని వెంటాడడం ఎల్లప్పుడు రైటయి ఉండదు. మనస్సాక్షి మనం అందించిన సమాచారం, మన ఒప్పుదల అనేవాటిమీద ఆధారపడియుంటుంది. లేఖనాలలోను సరియైన భావనతో సరిగా సమాచారం అందించాలి. తాను పాపం చేయకుండునట్టు దేవుని వాక్యాన్ని తన హృదయంలో ఉంచుకొనియున్నట్టు దావీదు చెప్పుకున్నాడు (కీర్తన. 119:11). వాటిమీద ఆనుకొని నీవు దేవుని ఆజ్ఞలను అతిక్రమించలేవు.

నేను ఒక పైలెటును. విమానాన్ని నడిపించేటప్పుడు దిక్సూచి తప్పిపోవచ్చు, ముందుకు నడవవచ్చు లేక వెనుకకు నడవవచ్చు. నీవు విమానాన్ని డైరెక్షనల్ గైరో (DGతో ఎగురవచ్చు); దిక్సూచి ప్రక్కన దీన్ని ఉంచి, ప్రతి పదిహేను నిమిషాలకు దిక్సూచి సరిగా ఉన్నట్టు చూడాలి. అలాగే, మనం మనస్సాక్షితో జీవిస్తాం. అయినా, అనుదినం దేవుని వాక్యంతో మనస్సాక్షిని సరిచేస్తూ ఉండాలి. మనస్సాక్షి ఘోషిస్తుంది అయితే అది బలవంతం చేయదు. మనం గడియారాలను అనుసరించి కాలాన్ని చూస్తాం

అయినా గడియారాలు సూర్యునిచే తీర్మానించబడతాయి. మన యిష్టానుసారం మనస్సాక్షి జవాబివ్వదు.

(3) మనస్సాక్షి "నరునిలో ఉన్న దేవుని స్వరం కాదు." ఆ స్వరం బైబిల్లో ఉంది. మనస్సాక్షి "నరునిలో ఉన్న మానవ స్వరమే." మనం దాన్ని తప్పు పట్టలేం; అది మనలను తప్పు పడుతోంది. "మనస్సాక్షి మనలనందరిని పిరికివారిగా చేస్తుంది" అని షేక్స్పియర్ అన్నాడు. మనం దానికి పైగానున్న, దానికిలోనయ్యే ఉన్నాం. చట్టం ఏమైయుండాలి అని న్యాయ స్థానం చెప్పదు. అది శాసన సభ చేసే పని. చట్టం ఏమి చెప్పిందో తీర్మానించి న్యాయ స్థానం దాని ప్రకారం వెళ్లుతుంది. మానవ రీజన్ చట్టాన్ని తీర్మానిస్తుంది; మానవ మనస్సాక్షి దాన్ని చేయ పూనుకుంటుంది. చట్టం లేకుండ న్యాయస్థానం శక్తి లేనిది; న్యాయ స్థానం లేకుండ చట్టం కూడా సమానంగా శక్తి లేనిది.

ఆత్మసాక్షితో కూడని తెలివికి ఏం చెప్పినా అది వ్యర్థం అవుతుంది. అపవాది తెలివిలేని వాడని ఎవ్వరూ నిందించరు. ఆత్మ సాక్షి ఒకడు చేసే పనిలోని గుణాన్ని, సామర్థ్యాన్ని శక్తిని తెలుపుతుంది. ఆత్మ అంటే మనిషి తనకు తానే అంతరంగ సాక్ష్యంగా మాట్లాడుకోడం. ఇంకొకని ఒప్పుదలమీద ఒకని మనస్సాక్షి రియాక్ట్ కాదు, గాని తన సొంతదాని మీదనే ప్రతిచర్య జరుగుతుంది. ఈ సూత్రాన్ని అనుసరించి అన్యజనులు "తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు" (రోమా 2:14బి). "ఎవడును తరుమకుండనే దుష్టుడు పారిపోవును" (సామె. 28:1). ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టబడాలని క్రైస్తవులు ఆజ్ఞాపించబడ్డారు (2 కొరింథీ. 10:5). దేవునిపట్ల మానవ స్వభావం ఎలా ఉందో మనస్సాక్షి వెలిబుచ్చుతుంది మరియు దేవుని స్వభావం తన యెడల ఎలా ఉంటుందో తెలిసినట్టు వెలిబుచ్చుతుంది. తన తీర్పులో మనస్సాక్షి రూఢియైనదైయుంటుంది. కారణం చెప్పకుండగనే అది తీర్పు చెప్పుతుంది. తన తీర్మానంలో మనస్సాక్షి తిరుగులేనిదైయుంటుంది. బేరం చేయడమో రాజీపడడమో ఉండదు. తీర్మానం చేయడంలో మనస్సాక్షి వ్యక్తిగతమయ్యింది. మనస్సాక్షికి లంచం పెట్ట వీలుపడదు. నిరంతరం గుర్తుంచుకో: క్రైస్తవుడుగా నీవు ఎన్నడు కర్తవ్యం లేనివాడవై ఉండవు.

## మనస్సాక్షి మరియు లేఖనాలు

"మనస్సాక్షి" అనే పదాన్ని పాత నిబంధన ఉపయోగించదు. ఏదియేలాగున్నా, అది "హృదయం" అని పిలువబడే దాని భాగమైయుంది. మనస్సాక్షిని బట్టియే దావీదు, ఇశ్రాయేలీయులు, అన్యజనులు సహా మారుమనస్సు పొందారు. నేడు ప్రజలు మనస్సాక్షిని అలక్ష్యం చేస్తున్నారు లేక లేదంటున్నారు. క్రొత్త నిబంధనను చదువు. మనస్సాక్షి అనే పదాన్ని ఎన్నిసార్లు సూచింపబడుతుందో నీవు చూస్తే ఆశ్చర్యపోతావ్. (ముప్పైయొక్క సార్లు ఉంది). అయితే అదే పదం సువార్తల్లో ఒక్కసారే కన్పిస్తుంది (యోహాను 8:9; KJV). ఈ వాస్తవం కూడా ఆకర్షణీయంగానే ఉంది. ప్రత్యేకమైన సందర్భము "వ్యభిచారమందు పట్టబడిన స్త్రీ." ప్రభువైన యేసు యొక్క కనుచూపులోనుండి ఆమెపై నేరస్థాపన చేసినవారు వెళ్లిపోయింది మనస్సాక్షిని బట్టియే. కొండమీద ప్రసంగాన్ని –

ప్రత్యేకించి ధన్యతలను చదువు. యేసును, ధన్యతలును ఒక్కటే. ఆత్మ సంబంధంగాను, మనస్సాక్షి ప్రకారంగాను ధన్యతలు యేసే.

బైబిల్లో "మనస్సాక్షి" అనే పదం కేవలం ముగ్గురు లేఖికులచేతనే వినియోగింపబడింది: యోహాను, పేతురు, మరియు పౌలు. పౌలు ఈ పదాన్ని ఇరవైసార్లు ప్రయోగించాడు (ఎనిమిది సార్లు బలమైన ఆహారం తినడాన్ని గూర్చి). 1 పేతురు 3:15–21లోని పేతురు మాటలు మనలను లాగిపట్టుకుంటాయి. మనస్సాక్షినుండి సువార్త వస్తుంది. ఇది సువార్త ప్రచురణను కాపాడుతుంది. బాప్తిస్మము మనస్సాక్షి కార్యమేగాని, మానవుని యోగ్యతా కార్యం కాదు. తన రక్షణతో నరుడు భద్రంగా ఉండాలని దేవుడు కోరుతున్నాడు. "కలలు, ఫీలింగ్స్, నేను అలా అనుకుంటున్నా" అనేవి లెక్కలోనికి రావు. మనస్సాక్షి బాప్తిస్మానికి వెలకట్టుతుంది లేక చెల్లదగినదిగా చేస్తుంది.

మహా గొప్ప బైబిలు ప్రతిపాదన హెబ్రీ. 4:12లో కన్పించవచ్చు: "ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గముకంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది." ఆత్మను ఏదీ చేయలేనంతగా బైబిలు పరిశోధించింది. దేవుని వాక్యము దేవుణ్ణి మన వద్దకు తెస్తుంది, మనలను దేవుని వద్దకు తెస్తుంది.

బైబిలు ఈ సంగతులను బయలుపరచుతోంది:

| | |
|---|---|
| … బలహీనమైన మనస్సాక్షి | (1 కొరింథీ. 8:7) |
| … అపవిత్రపరచబడిన మనస్సాక్షి | (తీతు 1:15) |
| … పవిత్రమైన మనస్సాక్షి | (1 తిమోతి 3:9) |
| … మంచి మనస్సాక్షి | (హెబ్రీ. 13:18) |
| … వాతవేయబడిన మనస్సాక్షి | (1 తిమోతి 4:1–3) |
| … సాక్ష్యమిచ్చు మనస్సాక్షి | (రోమా 2:15) |
| … మనస్సాక్షి యొక్క సాక్ష్యం | (2 కొరింథీ. 1:12) |

మనస్సాక్షి దేవుని వాక్యంచేత ప్రామాణికం చేయవలసియుందనేది విదితమైన తీర్మానం. ఇందులో అటు (హిత బోధ) ఆరోగ్యమైన డాక్ట్రిన్ ఇటు (పరిశుద్ధ జీవితంతో) కూడి ఉంది.

## నేర నిర్ణయంలో మనస్సాక్షి

సత్యాన్ని కాదన్నా లేక విలువ తగ్గించినా నేర నిర్ణయాన్ని నాశనం చేసినట్టే ఔతుంది. సత్యం అంటే పట్టింపు లేనప్పుడు స్థిర విశ్వాసం ఎందుకు ఉండాలి? ఎందుకు లక్ష్యపెట్టాలి? "… సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" అని ప్రభువైన యేసు తెలిపాడు (యోహాను 8:32). ఈ "సత్య"మందలి "సత్యాన్ని" సరియైన మనస్సులో ఉన్న ఎవడును సవాలు చేయడు దేవుని గూర్చి, ప్రజలను గూర్చి, జీవితాన్ని గూర్చి బైబిలు లోతైన దృఢ నమ్మకాలను యిస్తుంది. నీ స్థిర విశ్వాసాలతో నీవు చస్తావు లేక బ్రదుకుతావు. మనస్సాక్షి ప్రతిపాదనలను చేస్తుంది, ఎందుకంటే

మనస్సాక్షికి దృఢ విశ్వాసాలు ఉంటాయి. దృఢ నమ్మికలే ప్రవర్తనను తీర్మానిస్తుంది. దృఢ నమ్మకాలు – కార్యములును సమర్పణతో కూడిన పనులు కావాలంటాయి. "క్రియలు లేని విశ్వాసము మృతమని" యాకోబు అన్నాడు (యాకోబు 2:17; 20, 26 వచనాలు కూడా చూడు). క్రైస్తవులు దృఢ విశ్వాసంతో జీవిస్తారు – "సౌఖ్యమైన మండలంలో కాదు." నేడు మతంలో చేయునవన్నీ "కంఫర్ట్ జోన్స్"లో తీర్మానించబడతాయి. మనస్సాక్షి బోధింపబడాలి, తర్ఫీదు పొందాలి. శరీరము యొక్కయు ఆత్మ యొక్కయు ఏ యితర సామర్థ్యంవలెనే సాధన ద్వారా మనస్సాక్షి పెంపొందచేయబడవలసియుంది.

## వచ్చి, నాతో నడువుము.

"ఉపదేశసారమేదనగా, పవిత్ర హృదయమునుండియు, మంచి మనస్సాక్షినుండియు, నిష్కపటమైన విశ్వాసమునుండియు కలుగు ప్రేమయే" (1 తిమోతి 1:5).

---

సూచన

[1]Erle Stanley Gardner, writer of Perry Mason mystery stories, founded an organization called The Court of Last Resort to help people who are falsely accused of crimes.

## విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ

దేవునితో నీ దైనిక నడకను ఎలా కొలువగలవు? ఈ ప్రశ్న కీలకమైనది. తప్పు కొలకర్రతో సరియైన కొలతలను తేల్చలేం. కొలకర్ర తప్పయితే, దాని ఫలితం తప్పే అయ్యుంటుంది. సంఘాలకు, సువార్తికులకు పౌలు వ్రాస్తూ, విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ అనేవాటిలో క్రైస్తవుని ఆత్మసంబంధమైన భక్తిని సంగ్రహంగా తెలియజేశాడు: "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే" (1 కొరింథీ. 13:13; 2 థెస్స. 1:3, 4; 1 థెస్స. 1:3; గలతీ. 5:6; కొలస్సీ. 1:3–5; ఎఫెసీ. 3:17లను చూడు). కృత్రిమమైన లేక పైపైకి కనబడే కొలపరిమాణాలను ఉపయోగించకు. నీవు ఎరిగిన దేవునికి భవిష్యత్తును అప్పగించడానికి ఎన్నడు భయపడకు. మన గురి క్రీస్తునందు పరిపూర్ణతయై ఉండాలి!